తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
6 మే 2025
పేజీలు : 08
Follow :




# వాట్సాప్ ద్వారా ట్రీట్‌మెంట్

## గర్భంలోనే కవలలు మృతి.. బంధువుల ఆందోళన

### ప్రాణాలు పోయినా.. డబ్బులు కడితేనే డిస్చార్జ్ చేస్తా

ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :
ఇబ్రహీంపట్నంలో వివాదాలకు విజయలక్ష్మీ ఆస్పత్రి కేంద్ర బింధువుగా మారింది. ఇటీవల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి ఓ గర్భిణీ ప్రాణాపాయ ఘటన మరువకముందే మరో ఘటన చోటుచేసుకుంది. ఈ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న ఓ గర్భిణీ ఇద్దరు కవల పిల్లలను కడుపులోనే పోగొట్టుకుంది. ఆస్పత్రి నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని ఆరోపిస్తూ కవలల తల్లిదండ్రులు, బంధువులు సోమవారం ఆస్పత్రి దుట ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రంగంలోకి దిగిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు ఆస్పత్రిలో జరిగిన ఘటనపై విచారణ జరిపి



➤ మెయిన్‌లో..

ఆస్పత్రిని సీజ్‌చేశారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కీర్తి ఐదు నెలల గర్బవతి. గర్భం దాల్చిన నాటినుంచి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని మంచాల రోడ్డులోగల విజయలక్ష్మీ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటోంది.



## పారిశ్రామిక వాడ ఏర్పాటుకు హకీంపేట్, లగచర్ల రైతుల భూముల్లో పోలీసు పహరా మధ్య భూసర్వే

- 99.27 ఎకరాల్లో భూ సర్వే : తహశీల్దార్ కిషన్ నాయక్
- భారీగా మోహరించిన పోలీసులు

➤ మెయిన్‌లో..




## దేశ ఆర్థిక అభివృద్ధికి రైతు వెన్నెముక

- కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.
- కన్హ శాంతి వనంలో బయోచార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించిన కేంద్ర రాష్ట్ర మంత్రులు

➤ మెయిన్‌లో..



ప్రజావాణి పిర్యాదులపై
## ప్రత్యేక దృష్టి సారించండి

### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

- గ్రేటర్ వ్యాప్తంగా 171 పిర్యాదులు
- అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి

➤ మెయిన్‌లో..



➤ మెయిన్‌లో..

## 'గద్దర్ గళం' పోస్టర్ను ఆవిష్కరించిన సీఎం

## రైతులు సలహాలు, సూచనలు పాటిస్తే అధిక లాభాలు

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రగతికుమారి



➤ లోపలి పేజీలో..

# పాత్రికేయ మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం

- ప్రజాక్షేత్రంలో ఉన్న జర్నలిస్టులకు ఘన సన్మానం
- వికారాబాద్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహన



**మోమిన్ పేట మే 5 (జనంసాక్షి) :** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాత్రికేయ మిత్రులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వికారాబాద్ పట్టణంలోని మా శారద ఆసుపత్రిలో గల మీటింగ్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాక్షేత్రంలో ఉన్న జర్నలిస్టులుకు బిజెపి నాయకుల సమక్షంలో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విలేకరులతోపాటు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి, వికారాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్, కంటెస్ట్ ఎమ్మెల్యే, నవీన్, నాయకులు ప్రశాంత్ సదానంద్, రాములు, శ్రీకాంత్ రెడ్డి, గొడుగు సుధాకర్, మోహన్ రెడ్డి, విక్రమ్, సురేందర్, సాయి పాల్గొన్నారు.



# పారిశ్రామిక వాడ ఏర్పాటుకు హకీంపేట్, లగచర్ల రైతుల భూముల్లో పోలీసు పహారా మధ్య భూసర్వే

- 99.27 ఎకరాల్లో భూ సర్వే : తహశీల్దార్ కిషన్ నాయక్
- భారీగా మోహరించిన పోలీసులు



**బొంరాస్ పేట,దుద్యాల మే 5 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం పోలేపల్లి,హకీంపేట్,లగచర్ల, రోటీబండ తండా,పులిచర్లకుంట తండాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ప్రభుత్వం భూ సర్వే కోసం గతంలో నోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భూ సర్వే సమయంలో భారీగా పోలీసులు మోహరించడంతో అధికారులు సర్వేను ముమ్మరం చేశారు.సోమవారం హకింపేట్, లగచర్ల గ్రామాలకు చెందిన రైతుల పట్టా భూమి మొత్తం 99.27 ఎకరాల్లో భూ సర్వే చేసినట్లు తహశీల్దార్ కిషన్ నాయక్ తెలిపారు.



# జనగణనతో పాటు కులగణన చరిత్రాత్మకం



**దోమ మే 5 (జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని దోమ మండల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ అన్నారు. మోదీ తీసుకున్న నిర్ణయం యావత్ దేశ ప్రజలందరు హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కులగణనను శాస్త్రీయంగా చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం పట్ల దేశ ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఈ కులగనన బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గతంలో పరిపాలించిన పాలకులు అధికారంలో ఉన్న 60 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం శోచనీయమన్నారు. దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేపట్టాలన్నది చారిత్రాత్మక నిర్ణయంఅని అన్నారు. ఏప్రిల్ 30వ తేదీ చరిత్ర పుటల్లో లిఖించదగిన రోజుగా నిలవబోతోందని, ఇట్టి సాహసోపేతమైన నిర్ణయంను దేశప్రజలు అందరూ ముక్తంఠంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కూలగణన ద్వారా రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి అన్నారు. భారత దేశ ప్రజల అభివృద్ధి కొరకు, సబ్బండ వర్గాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటు మన భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా తీర్చిదిద్దుతూ ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్న నాయకుడు మన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నమని చెప్పుకొచ్చారు.

## అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని

# వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**ఉప్పల్ మే 5 (జనంసాక్షి):** అర్ధరాత్రి ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉప్పల్‌లో చోటు చేసుకుంది. చైతన్యపురి నుండి అన్నోజిగూడ వైపు వస్తున్న తోమాటి గోపాలకృష్ణారెడ్డి (27) నాగోల్, మెట్రో పిల్లర్ నెంబర్ 819 వద్ద యూటర్న్ తీసుకుంటుండగా గుర్తుతెలియని లారీ ఢీకొని అతన్ని తొక్కించుకుంటూ 10 మీటర్ల దూరం ఈడ్చుకుని వెళ్ళింది. మృతుడు అన్నోజిగూడ డిమార్ట్ అపార్ట్మెంట్లో నివాసం. స్వస్థలం కోదాడ సూర్యాపేట జిల్లాకు చెందిన వాడిగా గుర్తించిన పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మహంతిపూర్ గ్రామంలో రేపటి నుండి శ్రీశ్రీ శివ భక్త సిరియాల వీధి నాటకం ప్రారంభం

- నాటకోపాధ్యాయుడు గుండుగారి శివకుమార్ పంతులు
- ఈనెల 7,9,11,13వ తేదీల్లో నాలుగు రోజులు ప్రదర్శన






**బొంరాస్ పేట,మే 5(జనంసాక్షి):** మండల పరిధిలోని మహంతిపూర్ గ్రామంలో ఈనెల 7 నుండి 13 వరకు రోజు విడిచి రోజు శ్రీశ్రీశ్రీ శివ భక్త సిరియాల వీధి నాటక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని నాటకోపాధ్యాయుడు గుండుగారి శివకుమార్ పంతులు తెలిపారు. హార్మోనియం కృష్ణ పంతులు, తబలిస్టు సందారం బాబయ్య వ్యవహరిస్తున్నారని, మధు కృష్ణ డ్రామాడ్రస్ కంపెనీ చౌదర్పల్లి గ్రామానికి చెందిన సి.రాములు పంతులు ఆధ్వర్యంలో పంచరంగుల లైటింగ్ వెలుగుల మధ్య వీధి నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుందని పెద్ద ఎత్తున సమీప గ్రామాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# సీఐ బ్రహ్మ మురారికు ఘన సన్మానం



**చంపాపేట్ మే 5 (జనంసాక్షి):**

చదర్ఘాట్ సిఐ కె. బ్రహ్మ మురారి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను స్థానిక నాయకులు సోమవారం చదర్ఘాట్ పీస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ అడ్వకేట్, ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్, చీఫ్ పాటర్న్ ఆల్ జోన్స్ ఆఫీస్ ముజఫర్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ సౌత్ జోన్ సయ్యద్ అహ్మద్ ఖాద్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్ కుమార్ సౌత్ ఈస్ట్ జోన్ ఇంచార్జి నారాయణ రెడ్డి, మలక్ పేట్ డివిజన్ ఉపాధ్యక్షులు ఎంకె నజిరుద్దీన్, చదర్ఘాట్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి అన్వర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సాహెబ్ బజ్ ఖాన్, స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూల మాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భముగా సీఐ మాట్లాడుతూ..శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పలువురు సభ్యులు మసూద్, సిద్ధికి, ఉస్మాన్, ప్రదీప్, విజయ్, రతి, బాలవత్, రాజు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలి : మహిళా సంఘాలు




**ఓయూ మే 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని పి ఓ డబ్ల్యు నాయకురాలు సంధ్య, సత్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అందాల పోటీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల ప్రతినిధులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో పెద్ద ఎత్తున తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏ ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్నదని అన్నారు.

## KGBV లో అడ్మిషన్‌లకు

# దరఖాస్తులు ప్రారంభం



**దోమ మే 5 (జనంసాక్షి) :** స్థానిక దోమ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 –26 విద్యాసంవత్సరంలో నూతనంగా 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో CEC గ్రూపులో 40 సీట్లు, MPHWలో 40 సీట్లు, ఖాళీలు భర్తీ చేయుటకు మండలం లోని ఆసక్తి గల బడుగు, బలహీన వర్గాల బాలికలు, తల్లి దండ్రులు లేని బాలికలు దరఖాస్తు చేసుకోగలరు. దీనికి విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, 2ఫొటోస్, 10th మెమో జిరాక్స్, క్యాస్ట్ సర్టిఫికెట్ జిరాక్స్, మొదలగు సర్టిఫికెట్లతో పాఠశాలలో సందర్శించగలరని SO చైతన్య, MEO వెంకట్ తెలియజేయడం జరిగింది.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల




**కొడంగల్ ,మే 05(జనంసాక్షి):** కొడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామములో కొడంగల్ అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చెవిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బి.లక్ష్మప్ప ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలో ఈనెల 7న ఎన్నెపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వాదులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కరపత్రాలు రిలీజ్ చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కే, శ్రీనివాస్, గ్రామ పెద్దలు హన్మీ రెడ్డి, కె. మొగులయ్య,మహేష్ బ్రదర్స్, ప్రకాష్,నరేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యాచారం మండల అధ్యక్షులుగా జరుపుల విజయ్ నాయక్



**యాచారం, (జనంసాక్షి):** యాచారం మండలం తక్కళ్లపల్లి తండా గ్రామ పంచాయతీ చెందిన జరుపుల విజయ్ నాయక్‌ను యాచారం మండల అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఈ సందర్భంగా విజయనాయక్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర మంత్రి నితిన్ గట్కారీనీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ మే 5 (జనంసాక్షి):** ఉప్పల్ ఎలివేటెడ్ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కారీ గారిని అంబర్ పేట లో ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరిగిందని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.పనులు సత్వరం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గారు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు.

## మహిళలు రాజకీయాలలో ఉన్నత స్థానాల్లో రాణించాలి

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎం సునీత ముదిరాజ్







**మోమిన్ పేట మే 5 (జనంసాక్షి) :** మహిళలు రాజకీయాలలో ఉన్నత స్థానానికి ఎదగాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎం సునీత ముదిరాజ్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు కోట్‌పల్లి సంతోష రాజు ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు అబలలు కాదు ఆదిశక్తి అని నిరూపించుకోవాలంటే 50 శాతం మహిళలు రాజకీయంగా ముందుకు సాగాలని వారు సూచించారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, సారాధ్యంలో వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేలా మహిళలు ఎంతో కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ, మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ పేరు చరిత్రలో నిలుస్తుందని వారు అన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదంతో ర్యాలీగా అంబేద్కర్ భవన్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మహిళా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనంతలక్ష్మి, జిల్లాలోని వివిధ మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మోకిలా సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్

**శంకర్‌పల్లి మే 05 (జనంసాక్షి):** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోకిలా సొసైటీ చైర్మన్ ఎలిమెల గోపాల్ పేర్కొన్నారు. శంకర్ పల్లి మండలం మోకిలా సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం రైతు వేదిక వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మోకిలలోని రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలోని అమ్ముకోవాలని సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు గ్రేడ్ ఏ రూ. 2320/-, గ్రేట్ బి రూ. 2300 ప్రభుత్వం ధర నిర్ణయించిందని, రైతులు వరిధాన్యాన్ని 17% తేమ కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. రైతులు ముందుగా తేమశాతాన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రవి, డైరెక్టర్లు చాంద్ పాషా వెంకటేష్ జిలాని బేగం బి రామయ్య ఆర్ నాణ్య వై దేవేందర్, పి వెంకట్ రెడ్డి జి కుశలయ్య సిహెచ్ రాజు బి వెంకటమ్మ జి శ్రీనివాస్, మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్, నాయకులు నర్సింలు, సుమిత్ర మోహన్ రెడ్డి, కావలి రాములు, జీ. సత్యం,ఖాదర్ పాషా, అబ్దుల్లా, లింగం ముదిరాజ్, శంకర్ ప ల్లి వ్యవసాయ అధికారి సురేష్ బాబు, ఏఈఓ రామకృష్ణారెడ్డి, సొసైటీ కార్యదర్శి వేణుగోపాల్ ఆయా గ్రామాల రైతులు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షుడు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యుడు ఈదనోళ్ళ రాజు



**మోమిన్ పేట మే5(జనంసాక్షి):** మే 7న వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యేలు హాజరవుతున్న కారణంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నలుమూలల నుండి అంబేద్కర్ వారసులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ రాజు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అని, అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణకు వేలాదిగా తల్లి రావాలని అన్నారు.

## ఉపాధి హామీల కూలీల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**దోమ మే 5 (జనంసాక్షి):** దోమ మండలంలోని పలు గ్రామాలలో రెండు నెలల ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని నేడు వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల కమిటీ ఆధ్వర్యంలో దోమ ఎంపీడీవోకి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎహ్. సత్తయ్య, రఘురాం మాట్లాడుతూ దోమ మండలంలోని దిర్సంపల్లి, తిమ్మాయిపల్లి, బ్రాహ్మణపల్లి, రాకోండ మరియు వివిధ గ్రామాలలో గత రెండు నెలలుగా పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు కూలి డబ్బులు రాక అనేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ కూలీ ప్రభుత్వం నిర్ణయించిన రేటు రోజు 307 రూపాయలు ఉంటే కొలతల పేరుతో వేతనాలలో కోత విధించి 100 నుంచి 150 రూపాయలు మాత్రమే పడుతుందని అన్నారు. కొలతలతో సంబంధం లేకుండా 307 రూపాయలు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా రోజు 600 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు వందల రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సీఎహ్, సత్యయ్య, మొగులయ్య, శేఖర్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతల లోపాలతో డొల్లబడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్

- సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం
- ప్రజాధన దుర్వినియోగంపై చర్లపల్లి రైల్వేస్టేషన్ ముందు సిపిఎం నిరసన
- వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి




**చర్లపల్లి మే 5 (జనంసాక్షి):** చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించినట్లు అధికారులు చెబుతున్నా, నిజంగా అక్కడ నిర్మాణ నాణ్యత తీవ్రంగా సందేహాస్పదంగా ఉంది. ఈ విషయాన్ని ప్రశ్నిస్తూ మేడ్చల్ జిల్లా సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ కార్యదర్శి పి.సత్యం నాయకత్వంలో స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదుట శనివారం కురిసిన చిన్న వర్షానికి రైల్వే స్టేషన్ ప్రధాన టెర్మినల్ భవనం లోపాలు బయటపడటంతో రైల్వే అధికారులపై విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్య దర్శి పి.సత్యం మాట్లాడుతూ.. మూడు నెలల క్రితమే ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఈ స్టేషన్‌కు ఒకవైపు కేంద్ర ప్రభుత్వం భారీ వ్యయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టబ డినట్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి చెబుతుండగా, మరోవైపు నిర్మాణాల్లో ఇటువంటి లోపాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది అన్నారు. కానీ అల్పమాత్ర వర్షానికే ప్రధాన టెర్మినల్ భవనం లోపాలు బయటపడటంతో నిర్మాణ నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రయాణికుల భద్రతకు ఇది ప్రమాదకరమని, వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, జి.శ్రీనివాసులు, ఐలాపు రం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు జె. వెంకన్న నాయకులు గణేష్, చంద్రశేఖర్, కార్తీక్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో చార్జీలు పెంపు

• తెర మీదకు కర్ణాటక తరహా విధానం

**హైదరాబాద్ మే 5(జనంసాక్షి):** మెట్రో చార్జీలు పెంచే దిశగా అడుగులు పడుతున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తోనే మెట్రో చార్జీల భారాన్ని ప్రయాణికులపై మోపింది. అదే తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు హయాంలో కూడా చార్జీలను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ ప్రతిపాదన లను ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, త్వరలోనే మెట్రో ప్రయాణి కులపై భారం పడనున్నది. కాగా, 7.5 వడ్డీ కూడా సంస్థకు ఆర్థికం గా భారం అవుతున్నదని, కొవిడ్ లాక్‌డౌన్ సంస్థను మరింత నష్టంˇరిచిందని దీంతోనే మొత్తం అప్పులు రూ .6500 కోట్లకు చేరిందని ఎల్ అండ్ టీ ప్రకటించింది. అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు చార్జీల పెంపుతో సర్దుబాటు చేసుకోవాలని భావిస్తోంది.

**కర్ణాటకలో 44% పెంపు :**

67 కిలోమీటర్ల మెట్రో మార్గంలో 18 మిలియన్ల చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్ అందుబాటులో ఉంది. ఏడున్నర సంవత్సరాలుగా 8 మిలియన్ల స్పేస్ మాత్రమే వినియోగంలోకి వచ్చింది. ఈ క్రమంలో కమర్షియల్ స్పేస్ ను మార్కెట్లోకి తీసుకువచ్చేలా ఎల్ అండ్ టీ ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేక కార్యాచరణ రూపొందించలేదు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కర్ణాటకలో మెట్రో ఛార్జీలను 44% పెంచింది. అదే తరహాలో హైదరాబాదులో పెంచితే ఏటా రూ 150 కోట్ల భారం తగ్గుతుందని లెక్కలు కూడా వేసుకుంది. ఇదే గనుక జరిగితే నగరంలో మినిమం టికెట్ ధర రూ.14 నుంచి రూ 15 అయ్యే అవకాశం ఉంటుంది.

## జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పీటిసి నిరటి తన్విరాజ్ దంపతులు



**శంషాబాద్,మే 5 (జనంసాక్షి):** రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ జెడ్పీటిసి నిరటి తన్విరాజ్ దంపతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శంషాబాద్ నుంచి ఎమ్మెల్యే నివాసానికి సోమవారం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పీటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అండదండలతో జడ్పిటిసిగా ఐదు సంవత్సరాలు శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సదుపాయం కమ్యూనిటీ హాల్‌లో అంగన్వాడి కేంద్రాలు, మహిళా గ్రూపులకు భవనాలను ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మహిళలను రాజకీయాల్లో ప్రోత్సహించి తనవంతు సహకారం అందిస్తూ శంషాబాద్ మండలంలో గ్రామాలను అభివృద్ధి వైపు నిలిపారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దూడల వెంకటేష్, శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి కృష్ణ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం, పర్వతం వెంకటయ్య, ఎర్ర సిద్దులు, నీరటి మహేష్ ముదిరాజ్, జంగయ్య, పర్వతం బలవంత్, ప్రభు, రక్షిత్ గౌడ్, సంతోష్, కార్తీక్, మణిదీప్ తదితరు పాల్గొన్నారు.

## డాబర్ నుంచి రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్

**ఖైరతాబాద్, మే 05 (జనంసాక్షి) :** భారత దేశంలోని ప్రముఖ నేచురల్ హెల్త్ అండ్ ఆయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా లిమిటెడ్ నుండి భారత దేశం యొక్క ఇష్టమైన ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ బ్రాండ్ రియల్, రియల్ యాక్టివ్ ఫ్రూట్ జ్యూస్‌తో ప్రవేశ పెట్టినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్, మార్కెటింగ్ జిఎం ఫుడ్స్ మోనిషా ప్రషర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది అదనపు చక్కెర లేకుండా తయారైన రుచికరమైన, రిఫ్రెషింగ్ పండ్ల రసాల శ్రేణి అన్నారు. వినియోగదారులు ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికల కోసం ఎక్కువగా చూస్తున్న ఈ యుగంలో, రియల్ యాక్టి వ్ భారతదేశం ఎలా హైడ్రేట్‌గా ఉంటుందో పునర్నిర్వచిస్తోందని అన్నారు. చక్కెర, అదనపు ప్రిజర్వే టివ్లతో రియల్ యాక్టివ్ నిజమైన పండ్ల యొక్క సహజ సుగుణాలను అందిస్తుందన్నారు. రోజంతా ఈ వేసవి సీజన్లో సహచరిగా మారుతుందన్నారు.

## ప్రజావాణికి స్పందన కరువు..
## నెల రోజుల్లో వచ్చింది నాలుగే ఫిర్యాదులు




**కుత్బుల్లాపూర్, మే 5(జనంసాక్షి):** లక్ష్యం ఒకటి.. కానీ ఆచరణ మాత్రం మరోలా మారుతుంది. పేరుకే ప్రతి సోమవారం అధికార కార్యాలయాలు ప్రజావాణి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. కానీ ప్రజావాణిలో వెలువడిన సమస్యలకు పరిష్కారం మాత్రం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా మరి కొన్ని కార్యాలయాల్లో అసలు ప్రజావాణి కార్యక్రమం సోమవారం ఉంటుందా అని కూడా తెలియని పరిస్థితి కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వెలుగు చూస్తుంది. దాదాపుగా గత నెల రోజుల నుంచి ప్రతి సోమవారం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమంలో కేవలం ఒక్కటి అంటే ఒకటి మాత్రమే ఫిర్యాదు వస్తుంది.. అంతకుమించి ఫిర్యాదులు రావడం లేదంటూ అధికారులు బోసిపోయి కూర్చుంటున్న పరిస్థితి నెలకొంది. వాస్తవానికి ప్రజావాణి కార్యక్రమానికి కార్యాలయం ఉన్నతాధికారితో పాటు ఆయా విభాగాల అధికారులు ఒకే చోట ఉంటూ వచ్చిన సమస్యలపై తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రజావాణిలో ఉంది. కానీ అలాంటి వాటికి అధికారులు తావు ఇవ్వకుండా కేవలం మొక్కుబడిగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నట్లు విమర్శలకు తావిస్తుంది.

## ఫంక్షన్ హాల్లో ఫోటోగ్రాఫర్ పై దాడిని ఖండిస్తూ చేవెళ్లలో నిరసన





**చేవెళ్ల,మే 05 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సిహెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో ఓ పెండ్లిలో ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీస్తుండగా స్టేజ్ పై నిలుచని ఉన్నవారిని తమ ఫోన్ లో ఫోటో తీయలేదని ముగ్గురు ఫోటోగ్రాఫర్ పై మద్యం సేవించి చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని జాలగూడెం గ్రామానికి చెందిన పదిమంది యువకులు ఫోటోగ్రాఫర్ రాజు, మధు, శ్రీకాంత్ పై విచక్షణ రైతంగా దాడి చేశారు. తీవ్ర రక్తస్రావము కాగా దగ్గరలో ఉన్న రథమ చికిత్స కొరకు చేవెళ్లలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం. అక్కడి నుండి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగాల శివలింగం గౌడ్ మాట్లాడుతూ. ఎంతోమంది ఫోటోగ్రాఫర్స్ వారి వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఇటువంటి దాడులను ఎక్కడ జరగకుండా అరికట్టాలని చేవెళ్ళ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఫోటోగ్రాఫర్స్ ఫోన్లో ఫోటోలు తీయకపోతే ఈ దాడిని చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఇలాంటి ఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి ఇకముందు ఇలాంటి దాడులు జరుగుతే ఊరుకునేది లేదు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని లింగం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలోని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, శేఖర్ జిల్లా సభ్యులు, చేవెళ్ల ఫోటోగ్రఫీ సభ్యులు వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి ఫోటోగ్రఫీ సంక్షేమం సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజసేవలో ముందు ఉండాలి



**చంపాపేట్, మే 5 (జనంసాక్షి):** సమాజ సేవలో యువత ముందుండాలని సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్, ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్ అన్నారు. సోమవారం యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలోని సంజరి కన్వెన్షన్ హాల్ ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన పీస్ కమిటీ ఆల్ జోన్స్ జనరల్ సెక్రెటరీ శ్రీ కిషన్ శర్మ అడ్వకేట్ ప్రెసిడెంట్ సౌత్ ఈస్ట్ జోన్ ఖాజా ఘుజవుద్దీన్ పీస్ కమిటీ సభ్యులతో కలిసి ఫలక్‌నుమ వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు ఆధ్వర్యంలో డివిజన్ నూతన ఇంచార్జిగా వర్త్యవత్ జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. నూతనంగా కమిటీ ఫలక్‌నుమ ఇన్‌చార్జిగా జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ... కమిటీ సభ్యులు పెద్దలందరికీ తనను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో యువత ముందుకు ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. ప్రజలందరూ హిందూ, ముస్లిం ఏకతాటిపై రావాలని శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలన్నారు. సమాజసేవలో పీస్ కమిటీ సభ్యులు ముందుండాలన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయస్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. రోజుల్లో మహానగరంలో 24 వర్కింగ్ అవర్స్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫలక్నామ ఆంగ్గనైజేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, కమిటీ సభ్యులు బండపల్లి డేవిడ్, చత్రు నాయక్, అభిమానులు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు, పెద్దలు మహిళ సభ్యులు పాల్గొన్నారు

## ఈ నెల 20న జరుగు సమ్మెను జయప్రదం చెయ్యండి





**హయత్ నగర్, మే 5 (జనంసాక్షి):** హయత్‌నగర్‌లోని ఆర్టీసీ డిపో మేనేజర్లకు, ఆటోనగర్‌లోని వివిధ కంపెనీల మేనేజర్లకు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని వారికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పెట్టుబడి దారి అనుకూలాల కార్పోరేట్ మతోన్మాద విధానాలను వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడుల రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు వారు పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలని లక్ష్యంతో దేశంలో 11 జాతీయ కార్మిక సంఘాలు వివిధ రంగాల స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చారు. దేశంలో రైతాంగ సమస్యలపై పనిచేస్తున్న యుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు మద్దతు ఇచ్చింది. 20వ తేదీన గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరవీరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని, నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కృష్ణయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



**శంషాబాద్, మే 5 (జనంసాక్షి):** మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బుర్కుట సతీష్, బీసీ సెల్ ప్రెసిడెంట్ సత్య నారాయణ గౌడ్‌తో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలను సోమ వారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచర్ల శ్రీనివాస్, మండల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాషా, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 7న చలో వికారాబాద్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ


- **అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొనాలి**
- **మహనీయుల ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పెద్ది అంజన్న**





**మోమిన్ పేట మే 5 (జనంసాక్షి):** ఈనెల 7న చలో వికారాబాద్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మహనీయుల ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది అంజన్న అన్నారు. సోమవారం మహనీయుల ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది అంజన్న అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో ఈనెల 7న (బుధవారం) నిర్వహిస్తున్న బాబా సాహెబ్ అంబేద్కర్ కాస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక మతానికి కానీ, ఒక ప్రాంతానికి గాని, ఒక కులానికి కానీ, ఒక పార్టీకి కానీ చెందిన వ్యక్తి కాదని, ఆయన అందరివాడని, ఆయన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. బాబా అసాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం వల్లనే మనం ప్రస్తుతం సంతోషంగా ఉన్నామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో అంబేద్కర్ వారసులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



**చంపాపేట్ మే 5 (జనంసాక్షి):** ప్రజలకు ట్రాఫిక్ శాంతిభద్రతలను కల్పించడానికి నిరంతరం కృషి చేస్తానని సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వి. మహేష్ బాబు అన్నారు. సోమవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ.. పలు డివిజన్ చంపాపేట్ సంతోష్ నగర్ ఐ ఎస్ సదన్ డివిజన్ ఓవైసీ చౌరస్తా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ప్రాంతాలలో నిరంతరం గస్తీని నిర్వహిస్తూ ప్రజల శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని చేస్తానన్నారు. సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నేరాలను అరికట్టడానికి కృషి చేస్తానని ట్రాఫిక్ ఏఎస్ఐ మహేష్ బాబు పేర్కొన్నారు.

## బీసీలను ఏకంచేస్తున్న జాతీయ బీసీసేన

- **రాబోయే ఎన్నికలు బీసీలదే**
- **వీరన్నపేట్ గ్రామంలో జాతీయ బీసీ సేన సమావేశం**









**జిల్లేడ్ చౌదరిగుడా (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడ మండల మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డుల వారిగా మహిళా కమిటీ నియామకం జరిగిందని పేర్కొన్నారు. జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్. కార్యవర్గ సభ్యులు సదర్ శ్రీనివాస్ యాదవ్. యువజన అధ్యక్షులు దేశముని శివ. షాద్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి. ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ. వారుమాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మిగ్రామంలోబీసీనాయకునే గెలిపించుకోవలని చెప్పారు.తగదాలు వచ్చినపుడు అగ్రవర్ణాల వద్దకు పోవద్దని మనకు మనమే పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులు బోయ కుర్మయ్య చిన్న బాల్రాజ్ ఏ స్రవంతి రాజ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయం



సామిడి శేఖర్ రెడ్డి

**హయత్ నగర్, మే 5 (జనంసాక్షి):** ప్రపంచ గమనాన్ని మార్చి, దోపిడీ లేని సమసమాజ స్థాపనకు శాస్త్రీయ మార్గాన్ని చూపిన మహా మేధావి కార్ల్ మార్క్స్ 207వ జయంతి వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హయత్‌నగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ హయత్‌నగర్ మండల కార్యదర్శి కామ్రేడ్ శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరై, కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1818 సం.లో జర్మనీలో జన్మించిన కార్ల్ మార్క్స్, ప్రపంచవ్యాప్తంగా కార్మిక, కర్షక, పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. మార్క్స్ అందించిన చారిత్రక భౌతికవాదం, వర్గ పోరాట సిద్ధాంతం, అదనపు విలువ దోపిడీ విశ్లేషణ వంటివి "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో", దాస్ కాపిటల్ వంటి అజరామర గ్రంథాలను ప్రపంచానికి అందించారని, అవి నేటికీ పెట్టుబడిదారీ వ్యవస్థలోని దోపిడీని అర్థం చేసుకోవడానికి కీలకమని అన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూనే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి మార్క్స్ మార్గనిర్దేశం చేశారని గుర్తుచేశారు. ఆయన మరణానంతరం మార్క్సిజం ప్రపంచ కార్మికోద్యమాలకు, లెనిన్ వంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. భారతదేశంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ప్రజా ఉద్యమాలకు ఊతమిచ్చిందని వారు తెలిపారు. ప్రస్తుత ప్రపంచీకరణ విధానాల నేపథ్యంలో పెరుగుతున్న అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి మార్క్స్ సిద్ధాంతాలు నేటికీ అత్యంత ఆవశ్యకమని, యువత మార్క్సిజాన్ని అధ్యయనం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కే.సుజాత, కే,సరిత ఎ.ఐ.టి.యు.సి మండల కార్యదర్శి జి నాగరాజు శాఖ కార్యదర్శులు కే. అరుణ, సౌజన్య, అర్. సౌజన్య, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో పరేడ్ గ్రౌండ్ స్టేషన్ నుండి జేబీఎస్‌కు లిఫ్ట్ ఎస్కులేటర్ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్ మే 5(జనంసాక్షి):** కాలానుగుణ పరిస్థితులకు తోడ్పాటుగా రోడ్డు రవాణా రద్దీని నివారించుటకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మెట్రో రైలు అందుబాటులోనికి తీసుకొని రాబడినది దీనివలన కాలుష్య రహిత వేగవంతమైన మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగుచున్నవి హైదరాబాద్ మెట్రో రైల్వే జేబిఎస్ ఫరేడ్ గ్రౌండ్ స్టేషన్ నుండి జేబిఎస్ వెళ్ళుటకు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో ఉన్న విధముగా సరాసరి వెళ్ళుటకు లిఫ్టు ఎస్కులేటర్ సౌకర్యాలు కల్పించబడలేదు ఫలితంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి జేబిఎస్ ద్వారా మెట్రో రైలులో ప్రయాణించుటకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈ బస్ స్టేషన్ నుండి మహారాష్ట్ర ప్రజలు కూడా రాకపోకలు సాగిస్తుంటారు ఇంతేగాక బోయినపల్లి అల్వాల్ తిరుమలగిరి కారా?నా తదితర స్థానిక ప్రాంత ప్రజలు కూడా జేబిఎస్ వరకు లోకల్ బస్సులో ప్రయాణించి మెట్రో స్టేషన్ చేరుకోవాలంటే కష్టంగా ఉంటుంది ఇంతే కాక పరేడ్ గ్రౌండ్ స్టేషన్ లో ఎస్కులేటర్ లిఫ్ట్ సౌకర్యాలు కల్పించబడలేదు ఈ స్టేషన్ నుండి రాకపోకలు కొనసాగించుటకు ప్రక్కన ఉన్న జేబిఎస్ ఫరేడ్ గ్రౌండ్ స్టేషన్ నుండి రావలసి వస్తున్నది వయోధికులు స్త్రీలు పిల్లలు మెట్ల మార్గం ద్వారా పైకి ఎక్కవలసి వస్తున్నది ఫలితంగా అత్యంత కష్టము కలుగుతున్నది కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ స్టేషన్ లో కూడా లిఫ్టు ఎస్కలేటర్ వాహనాల పార్కింగ్ స్థలం వద్ద ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు సౌకర్యమంతమైన ఏర్పాట్లు చేసి మెట్రో రైలును అధికంగా వినియోగించుటకు వీలు కల్పించి దేశములోనే హైదరాబాద్ మెట్రో రైలు ఆదర్శవంతమైన వ్యవస్థగా ఏర్పడాలని ఆకాంక్షిస్తున్నాను

## కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**కొడంగల్, మే 05(జనంసాక్షి):** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి దోస్త్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తమ కళాశాల ఐదు ఎకరాల సువిశాల ప్రాంగణంలో, విశాలమైన తరగతి గదులతో, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ టీచింగ్ సదుపాయాలు, అనుభవ జ్ఞులైన భోధన సిబ్బంది, న్యాక్ మరియు ఐ.ఎస్. ఓ గుర్తింపుతో, అత్యున్నత విద్యా ప్రమాణా లతో వికారాబాద్ జిల్లా లోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి తమ యొక్క ధ్యేయమని ప్రిన్సిపాల్ తెలిపారు. తమ కళాశాలలో బి. ఎ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) బి.ఎస్సీ. లైఫ్ సైన్సెస్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) బి. ఎస్సీ. ఫిజికల్ సైన్సెస్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) బి. కామ్. కంప్యూటర్ అప్లికేషన్స్ (ఇంగ్లీషు మీడియం) కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, తమ కళాశాల దోస్త్ కోడ్ 3016 అని అప్లై చేయునపుడు తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డా.వి.శ్రీధర్ కుమార్ ను 80083 91979 నంబర్ ద్వారా సంప్రదించ వచ్చునని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి

- **డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**
- **గ్రేటర్ వ్యాప్తంగా 171 పిర్యాదులు**
- **అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి**



**హైదరాబాద్ మే 05(జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని విన్నపాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంభందిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజల నుండి పలు సమస్యలను సాధ్యమైన మేరకు సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, రఘు ప్రసాద్, వేణుగోపాల్ చంద్రకాంత రెడ్డి, పంకజ గీతా రాధిక, టౌన్ ప్లానింగ్ అడిషనల్ సీసీపిలు వీరన్న ప్రదీప్ ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం వినతులపై వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసివ్యాప్తంగా మొత్తం 171 దరఖాస్తులు వచ్చాయని అందులో టౌన్ ప్లానింగ్ విద్యుత్ దీపాలు, తదితర సమస్యలపై ప్రజలు విన్నపాలను అందజేశారు. హెడ్ ఆఫీస్ లో మొత్తం 75 విన్నపాలు రాగా అందులో 70 దరఖాస్తులు రాగా టెలిఫోన్ ద్వారా 5 విన్నపాలు వచ్చాయి అన్ని జోనల్‌తో కలిపి 96 విన్నపాలు స్వీకరించారు. సికింద్రాబాద్ జోన్‌లో,30 విన్నపాలు రాగా, చార్మినార్ జోన్‌లో 2, ఎల్ బినగర్ 11, కూకట్‌పల్లి 32, ఖైరతాబాద్ 03, శేరిలింగంపల్లి జోన్‌లో 18 విన్నపాలు స్వీకరించారు. ఈ సమావేశంలో చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, యుబిడీ డైరెక్టర్ వెంకటేశ్వర్, వాటర్ వర్క్స్ డిజిఎం సాయి రమణ, విద్యుత్ శాఖ ఇంచార్జీ యస్ఈ మమత, హౌసింగ్ ఈఈ పివి రమణ, రాజేశ్వర్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.